నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శనివారం 22 మార్చి 2025 పేజీలు 8



## ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

**విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రం**

**సాధికార సారధుల సేవలు వెలకట్టలేనివి: మంత్రి రవికుమార్**


5 లో...



పెద్దాయనకు

## 28వ వర్ధంతి ఘన నివాళి

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి,
నిష్కళంక రాజకీయాలకు నిలువెత్తు రూపం,
సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అవినీతి మరక అంటని ఆదర్శ ప్రాయులు,
చేపట్టిన పదవులకే గౌరవం తెచ్చిన మాజీ మంత్రివర్యులు,
స్వర్గీయ "గొట్టిపాటి హనుమంతరావు గారి" ప్రస్థానం
సదా ఆచరణీయం.
ఎల్.ఎం.బి. బ్యాంక్ ఛైర్మన్‌గా, సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా,
ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా,
మార్టూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా
ఆయన సాగించిన రాజకీయ ప్రస్థానం అందుకు ఆదర్శనీయం...
నాడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
మంత్రి వర్గంలో పౌర సరఫరా శాఖా మాత్యులుగా
మచ్చలేని మనిషిగా నిస్వార్ధ రాజకీయ నాయకునిగా
నిరూపించుకున్నారు. అందుకే మాకు దైవ సమానులు.
ఆయన చూపిన మార్గం అనుచరణీయం.
వారు భౌతికంగా దూరమై 28 వసంతాలు గడిచినను,
సదా వారిని స్మరించుకుంటూ....



జననం: 1-6-1945

మరణం: 22-03-1997

### కీ॥శే॥ గొట్టిపాటి హనుమంతరావు గారు

మాజీ మంత్రివర్యులు



శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు

ఆం.ప్ర. రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు

## గొట్టిపాటి అభిమానులు మరియు కుటుంబ సభ్యులు



## ఊపిరితిత్తులతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూచినపూడి మరియు గరువుపాలెం పంచాయితీ పరిధిలో ఎవరికి ఆర్థికపరంగా పలు సమస్యలతో మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాల వారికి మేమున్నాము అంటూ ముందుకొచ్చి వారి సమస్యలు ఓర్పుతో విని వారి సమస్యలే నా సమస్యలుగా భావించి అలుపెరగని రాజకీయ నాయకుడు రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము మండలంలోని కూచినపూడి పంచాయితీ ఎస్టీ కాలనీలో ఊపిరితిత్తులతో బాధపడుతున్న గుణ్ణం సత్యం కుటుంబానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మరియు వారి సోదరులు శివప్రసాద్ నేతృత్వంలో శుక్రవారం గుణ్ణం సత్యం న్ని పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము మరియు టిడిపి సీనియర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, పుప్పాల నాంచారయ్య, పులగం నాని మరియు యానాది కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిపై అవగాహన




నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టిబి వ్యాధిపై ధూళిపూడి పిహెచ్‌సి ఆధ్వర్యంలో టిబి యూనిట్ సిబ్బంది అవగాహన కల్పించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో టిబి యూనిట్ సిబ్బంది మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉన్నా, కళ్లెలో రక్తం సారలు కనిపించినా, బరువు తగ్గడం, ఆయాసం, ఏపనీ చేయలేకపోవడంలాంటి లక్షనాలుంటాయ న్నారు. ఈ వ్యాధి సోకినవారు తుమ్మినా, దగ్గినా గాలి ద్వారా బాక్టీరియా ఇతరులకు సోకడంతో వ్యాధి ఉధృత మవుతుందని, అలాంటి వారు దగ్గర్లోని పిహెచ్‌సీ లేక టిబి యూనిట్‌లో కళ్ళె పరీక్షలు, ఎక్సరే తీసి వ్యాధి నిర్ధారణ అయితే మందులువాడి పూర్తిగా నయం చేసికోవచ్చన్నారు. కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది డిపీఎం పి. వెంకటేశ్వర్లు, ధూళిపూడి పిహెచ్‌సి సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, టిబి సూపర్‌వైజర్లు జి. వెంకటేశ్వరరావు, మురళి, గాలిబ్, చక్రధర్, ఎంఎ ల్‌హెచ్‌పి కెజియా, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సముద్రతీరం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి: సంయుక్త కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలోని బీచ్‌లను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ లోని జెసి చాంబర్లో గురువారం సమావేశం జరిగింది. సూర్యలంక బీచ్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. తక్షణమే పంచాయితీలో తీర్మానాలు చేసి నివేదిక పంపాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నాలుగు బీచ్ లలో సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. సూర్యలంక బీచ్ లో 40 మరుగుదొడ్లు, చీరాల ఓడరేవులో 20 మరుగుదొడ్లు, రామాపురం బీచ్ లో 10, కర్లపాలెం లో ఎనిమిది మరుగుదొడ్ల నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. బీచ్ అభివృద్ధి పనులు ఏప్రిల్ 4వ తేదీన ప్రారంభించాలన్నారు. నగరవనం అభివృద్ధి చేయాలని జిప్ ట్రైన్, ఫెడల్ బోటింగ్, ఓపెన్ థియేటర్, చీరాలలో చెక్క బ్రిడ్జి తదితరమైన సౌకర్యాలతో పర్యాటకులకు మరింత ఆహ్లాదాన్ని ఇచ్చేలా ఏర్పాటు చేయాలన్నారు.

# గీతాలాపనకు సినీ గాయకుడు మనో అంగీకారం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా గీతాన్ని పాడాలని జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రముఖ గాయకులు మనో నాగుర్ బాబు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను ఆయన చాంబర్లో కలిశారు.. చందోలు బంగ్లాముఖి దేవాలయానికి వెళ్తూ, మార్గమధ్యం లో ఆయన కలెక్టర్ ను కలిశారు. కలెక్టర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారిరువురు 10 నిమిషాల పాటు జిల్లా గీతం పై చర్చించుకున్నారు. కలెక్టర్ కోరిక మేరకు బాపట్ల జిల్లా గీతాన్ని ఆలపించడానికి మనో అంగీకరించారు. బాపట్ల జిల్లా గీతాన్ని తయారు చేయాలని గత ఏడాది కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, భావపరి పుస్తకోద్యమ సమితి బాపట్ల చరిత్ర ప్రతిబింబించే విధంగా జిల్లా గీతాన్ని రచించాలని రచయితలకు విజ్ఞప్తి చేస్తూ పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు 10 ఎంట్రీలు వచ్చాయి. వీటిని అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించి, భావపురి రచయిత





తల సంఘం కార్యదర్శి నందిరాజు విజయ్ కుమార్ రచించిన గీతాన్ని బాపట్ల జిల్లా గీతంగా ఎంపిక చేశారు. బాపట్ల జిల్లా విశిష్టతపై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాన్ని కలెక్టర్ ద్వారా మనోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, కాకుమాను గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయుని అచ్యుతుని నాగపూర్ణ రమాదేవి, పుస్తకోద్యమ సమితి కార్యదర్శి జీవీ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం, తుమ్మల వర్ధంతి

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: పారిస్ లో 1999వ సంవత్సరం జరిగిన యునెస్కో 30వ సమావేశంలో మార్చి 21 వ తేదీని ప్రపంచ కవితా దినోత్సవంగా ప్రకటించటం జరిగినదని సాహితీ భారతి కోశాధికారి షేక్ ఆదం షఫీ వివరించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ప్రపంచ కవితా దినోత్సవము, తుమ్మల సీతా రామ మూర్తి 35 వ వర్ధంతి సభకు ఆదం షఫీ అధ్యక్షత వహించారు. ప్రపంచవ్యాప్తంగా కవిత్వం యొక్క ప్రతిష్టను పటిష్టతను పెంపొందించటానికి ఈ ప్రపంచ కవితా దినోత్సవం ప్రకటించబడినదని అన్నారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ తుమ్మల వారు గాంధీ కవిగా ప్రసిద్ధి చెందారు అని అన్నారు. వీరు మహాత్మా గాంధీ తారవళి, గాంధీ గానము, మహాత్మ కథ ,పరిగ పంట, పైర పంట, దివ్య జ్యోతి,



ధర్మజ్యోతి వంటి రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని అన్నారు.ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు తుమ్మల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .

# ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి: శీలం రోజన్‌బాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గత సంవత్సరం ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాన్నిస్తూ ఒక తీర్పుని వెలువడించింది అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిస్రా ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన 13 జిల్లాల్లో పర్యటించి కేవలం ఎస్సీ కులంలో ఉన్న మాదిగల విన్నపాలే తీసుకుని మాలలకు అన్యాయం చేయాలని కుట్ర చేసినట్టుగా మాకు అర్థమవుతుంది 2011 జనాభా లెక్క ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పటం మరి ఇప్పుడు వరకు దళితుల్లో బిడ్డలు పుట్టలేదా జనాభా అభివృద్ధి జరగలేదా అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియా సమావేశంలో డాక్టర్ చారువాక మాట్లాడుతూ 2011 తర్వాత ఆంధ్రప్రదేశ్ లో జనాభా లెక్కలు తీలేదని జనాభా లెక్కలు తీయకుండా కులగణ జరకుండా ఎలా వర్గీకరిస్తారు ఎస్సీలని ఒకసారి కూటమి ప్రభుత్వం పునరాలోచించి దళితవాడలోని ఇంటింటికి తిరిగి జనాభా లెక్క తీసి ఎస్సీలో పేదరికం



అనిపిస్తున్న వారు ఎవరు ఆర్థికంగా బలపడ్డ వారెవరు అని సర్వే చేసి అప్పుడు వర్గీకరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఇది కేవలం మాలా మాదిగల మధ్య వివాదాన్ని సృష్టించి వాళ్ళ రాజకీయాల్ని పబ్బం గడుపుకోవడమేనని చారువాక అన్నారు. రాష్ట్ర మాలమహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కావడానికి మాలలు ఎంతో దోహదపడ్డారని ఆరోజు మాల సంఘాలు అందరం కూడా కలిసి చంద్రబాబు నాయుడు కి మద్దతు ప్రకటించామని ఈరోజు ప్రభుత్వం ఇలా ఎస్సీలను వర్గీకరించటం సరైనది కాదని ఒకసారి పునరాలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల దళిత నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# సారా మహమ్మారిని తరిమేద్దాం: ఎక్సైజ్ అధికారులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా సేవించే వ్యక్తులకు అనారోగ్య సమస్యలే కాకుండా వారి కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితి వస్తే దానికి కారణం మీరే అవుతారని ప్రకాశం బాపట్ల ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ కె హేమంత్ నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని దిండి పంచాయితీ పరిధిలోగల ఆధవల గ్రామంలో గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలకు సారాయి త్రాగుట, తయారు చేయుటపై వచ్చే అనార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాటు సారాయి త్రాగటం వల్ల ముందుగా కిడ్నీలు దెబ్బతింటాయని, ఊపిరితిత్తులు పాడైపోయి ప్రణాయ ప్రయంతో మనిషి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. అందుచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సారా తయారు చేసే ప్రాంతాలలో వ్యాపారంలో నిమగ్నమైన వారికి



ప్రత్యన్యమయ జీవనోపాదులు కల్పించడం వ్యక్తులకు నాటు సారా వ్యసనం నుంచి దూరం చేయడం, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడం నవోదయం 2.0 యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కారాక్రమంలో జిల్లా ప్రొబెషన్ మరియు ఎక్సైజ్ అధికారి దేవదత్తు, అసిస్టెంట్ మరియు ఎక్స్చేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ సీఐ రామారావు, స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్స్చేంజ్ సిఐ మాటూరి శ్రీ రమ్ ప్రసాద్, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వీఆర్వో, కార్యదర్శి, ఫారెస్ట్ ఆఫీసర్, హెల్పర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అవినాష్‌ను సన్మానించిన తిరువీధుల

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన సందర్భంగా కంచర్ల అవినాష్ ను శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించిన రాష్ట్ర టిడిపి నాయకులు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్.ఈ కార్యక్రమం లో హైకోర్టు లాయర్ మాదాసు జయ ప్రకాష్, నల్లమోతు శామ్యూల్ జాన్సన్, పి. మల్లికార్జున రెడ్డి, పులిపాటి రమేష్, జిడుగు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు 312 మంది హాజరు




నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో 324 మంది విద్యార్థులకుగాను 312 మంది హాజరుకాగా 12 మంది విద్యా ర్థులు గైర్హాజరయ్యారని ఎంఇఓ పులి లాజరు చెప్పారు. ధూళిపూడి టిబి హైస్కూలులో 47 మంది విద్యార్థులకుగాను 43 మంది హాజరుకాగా 4 గైర్హాజరయ్యారన్నారు. ఉల్లిపాలెం జడ్‌పి హైస్కూలు 146 మంది విద్యార్థులకుగాను 144 మంది హాజరుకాగా ఇద్దరు, ముత్తుపల్లి జడ్‌పి హైస్కూలు 131 మంది విద్యార్థులకుగాను 125 మంది హాజరుకాగా 6 గైర్హాజరైనట్లు ఎంఇఓ లాజరు చెప్పారు.

## పాఠశాల బస్సును ఢీకొన్న లారీ

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యార్థులను ఎక్కించుకునేందుకు నిలిచిన పాఠశాల బస్సును వెనుకగా వస్తున్న మిరపలోడు లారీ ఢీకొట్టింది. ఈసంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు, చోదకుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈసంఘటన శుక్రవారం ఉదయం గోపాలపురం వద్ద చోటు చేసుకుంది. సీఐ ఏ.సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు పట్టణం లోని ప్రైవేటు విద్యాలయానికి చెందిన బస్సు బల్లికురవ మండలం గొర్రెపాడు, కూకట్లపల్లి లోని విద్యార్థులతో అద్దంకి వస్తుంది. మార్గమద్యలో గోపాలపురం వద్ద విద్యార్థి ఎక్కేందుకు రోడ్డు మార్జిన్లో బస్సు నిలిపాడు. వెనుకగా వరంగల్లు నుంచి చెన్నైకు మిరపకాయల లోడుతో వెళ్తున్న లారీ పాఠశాల బస్సును వెనుకగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో బస్సు డ్రైవర్ శ్రీనివాసులు, ప్రయాణిస్తున్న విద్యార్థుల్లో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అద్దంకి 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్లారు. సంఘటనా స్థలాన్ని చీరాల ఉపవిద్యాధికారి డి. గంగాధరరావు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వల్ప గాయాలు కావటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి కారణమైన లారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కెమిస్ట్రీ, హిస్టరీ జవాబు పత్రాలమూల్యాంకనకు హాజరు కావాలి: ఎర్రయ్య



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంటర్మీడియట్ కళాశాల ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాం సీఇ,ఎఇ లను మూల్యాంకనకు పంపాలని కోరారు జిల్లా వృత్తి విద్యాధికారి ఎర్రయ్య. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనకు కెమిస్ట్రీ, హిస్టరీ సబ్జెక్ట్ సీఈలు, ఏఈలు 24 వ తారీకు జరగనున్న నేపథ్యంలో ముందే కోడింగ్ పూర్తి కావడంతో ఇంటర్ బోర్డు కు తెలియజేసినందున ముందస్తు మూల్యాంకనుకు అనుమతులు జారీ చేసి ఉన్నారు కావున కెమిస్ట్రీ సీఈలు, ఏఈలు. హిస్టరీ సీఈలు, ఏఈలు నేడు అనగా 22.03.2025 న చీరాల మూల్యాంకన క్యాంపులో రిపోర్ట్ చేయాలనీ కోరారు వృత్తి విద్యాశాఖ అధికారి పి ఎర్రయ్య.

# ఎస్సి, ఎస్టి కాలనీలో రోడ్లకు నిధులు కేటాయించాలి

**50 లక్షలతో తిమ్మాయిపాలెం, కట్టుబడివారిపాలెం ఎస్టి కాలనీలో రోడ్డు నిర్మాణం**

**వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, వేసవిలో తాగునీటి ఏద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసిన ఆమె సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా రానున్న వేసవిలో దర్శి పట్టణంలో, గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని కోరారు. అవసరమైన గ్రామాలలో పట్టణంలో వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి అందించాలని విజ్ఞప్తి చేశారు.



అదేవిధంగా సాగర్ కాలువ నీటిని కూడా అందించాలని కోరారు. తాగునీటి అంశంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో చెరువులన్నీ నీటితో నింపామని వాటర్ ట్యాంకుల్లో కూడా నీరు ఉంచామని ఇప్పటికే ట్యాంకుల ద్వారా కూడా నీటిని సరఫరా చేస్తున్నామని ఇంకా అవసరమైన చోట కూడా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. 50 లక్షల నిధులతో తిమ్మాయిపాలెం నుండి ఎస్టీ కాలనీ, కట్టుబడివారిపాలెం నుండి ఎస్సీ కాలనీ రోడ్డును నిర్మించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. అంతేకాక పెండింగ్ బిల్లులు వివిధ కార్యాలయంలో సిబ్బంది కొరత మరికొన్ని ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు.

# ఉపాధి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**గ్రామీణ ప్రజలకు రోజూ పని కల్పించాలి - గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకాన్ని గ్రామాల అభివృద్ధి, రైతుల అభివృద్ధి కోసం మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి సంకల్పించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విజయవాడ కార్యాలయం నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఫారం పాండ్లు ఏర్పాట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పురోగతి, గోకులాల నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక వరం అని, ఈ పథకం ద్వారా 57.91 లక్షల కుటుంబాలకు చెందిన 97.42 లక్షల మంది ఉపాధి కూలీలకు వారి సొంత గ్రామాల్లోనే రోజువారి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి దాకా 23.47 కోట్ల పనిదినాలు కల్పించామన్నారు. 4.24 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద మొత్తం 9561 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం, అందులో 5991 కోట్లు ఉపాధి కూలీలకు, 3570 కోట్లు మెటీరియల్ కింద ఖర్చు చేశామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో పారదర్శకతతో అమలు





చేయడానికి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ పనులపై ఉపముఖ్యమంత్రి సమీక్షలో కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: పంట నీటి కుంటలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పల్లె పండుగ, పంట నీటి కుంటల నిర్మాణంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ అమరావతి నుంచి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పంట నీటి కుంటలు నిర్మించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట నీటి కుంటలు జూన్ నెల చివరిలోగా నిర్మించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కేవలం నిరుపేదలకు మాత్రమే ఉపాధి హామీ పథకం ద్వారా పారదర్శకంగా పనులు కల్పించాలన్నారు. పండ్ల తోటల సాగు విస్తీర్ణం ఏడాదిలో ఒక లక్ష ఎకరాలకు పెరగాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో నిర్దేశించిన మేరకు సిసి రోడ్లు, గోకులాలు నిర్మించాలని అధికారులకు సూచించారు.



అనంతరం అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బాపట్లలోని 276 గ్రామ పంచాయతీలలో 4,000 పంట నీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ చెప్పారు. శనివారం అన్ని ప్రాంతాలలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి నుంచి రైతులను కాపాడటానికి పంట నీటి కుంటలు ఎంతో ఉపయుక్తం అవుతాయన్నారు. పంట నీటి కుంటల పక్కనే కూరగాయల సాగు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంట నీటి కుంటల నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే అధికారికంగా 1,524 పంట నీటి కుంటలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయన్నారు. తక్షణమే అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి ఏప్రిల్ 8వ తేదీ నాటికి 92% పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 878 గోకులాల షెడ్ లు మంజూరు కాగా, ప్రస్తుతం 551 గోకులాల షెడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. పల్లె పండుగ కార్యక్రమం కింద 881 సిసి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల ద్వారా 157.5 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.103.1 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారులు లక్ష్యం మేరకు ఏప్రిల్ 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలు ఈనెల 31తో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌ల జోలికెళ్తే కఠిన చర్యలు

**నిర్వాహకులు, పందెం రాయుళ్లపై ప్రత్యేక నిఘా**

**జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హెచ్చరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగునున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టడం జరిగిందని, క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే కొంత మంది వ్యక్తులను గుర్తించడం కూడా జరిగిందన్నారు. క్రికెట్ బెట్టింగులతో సంబంధాలు ఉన్న పాత నేరస్తులను కూడా బైండోవర్ కేసులు నమోదు చేయటం జరిగిందని, యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధం, ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అవి మోసపూరితంగా ఉండవచ్చునని, క్రికెట్ బెట్టింగ్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. వినోదం కోసం మాత్రమే క్రికెట్ మ్యాచ్‌లు చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 112/100కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు 9121102266 సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీకి కూడా స్వయంగా తెలియచేయవచ్చు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# నిషేధిత జాబితా నుంచి సర్వే నెంబరు 511 తొలగింపు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధి లోని సర్వే నంబర్ 511ను నిషేదిత జాబితా నుండి ప్రభుత్వం తొలగించింది. 32.95 ఎకరాల్లో తిరిగి రిజిస్ట్రేషన్ జరిగేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. 20 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిష్కారం చూపారని స్థానికులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.





# తిరుమలశెట్టి వీరయ్యని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రముఖ కాపు నాయకులు,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య ఇటీవల అనారోగ్యనికి గురై హాస్పిటల్‌లో చికిత్స అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పరామర్శించి డాక్టర్‌లు సూచించిన సలహాలు పాటించాలని సూచించారు.



## సంపద సృష్టించేలా పారిశుద్ధ్య నిర్వహణ



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై బాధ్యతగా ఉండాలని చెత్త నుండి సంపద సృష్టించేలా నిర్వహణపై పటిష్టంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.పట్టణంలోని చెత్త సంపద కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. సంపద కేంద్రంలో తడి పొడి చెత్తను పరిశీలించారు. సంపద కేంద్రంలో జరిగిన ఎల్టిసి కార్యక్రమంలో పాల్గొని సంపద సృష్టించడం పై తీసుకోవలసిన నియమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, డిఎల్పిఓ హనుమంతరావు, ఎంపీడీఓ బ్రహ్మయ్య, మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవింద, జూనియర్ అసిస్టెంట్ జి.రత్న కుమార్, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), ఆకుపాటి వెంకటేష్, గుంటుపల్లి శ్రీనివాసులు, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వలసల నివారణకే సోలార్ పార్క్







- వైసిపీ నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తా
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: వలసలను నివారించి అభివృద్ధి ప్రాంతంగా దర్శి నియోజకవర్గాన్ని తీర్చిది ద్దెందుకు సోలార్ పార్క్ ఏర్పాటు కాబోతుందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలో శుక్రవారం జరిగిన ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మెయిన్ బజార్‌లోని ఆంజనేయ స్వామి కురిచేడు రోడ్ లోని ఆంజనేయ స్వామి వార్ల ను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన మజ్జిగ, పులిహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్ఫూర్తి ప్రదాత యువనేత ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని డాక్టర్ లక్ష్మి అన్నారు. ఐదేళ్ల వైసిపి విధ్వంసకర వినాశన పాలన నుండి రాష్ట్రా పరిపాలనను దాడిలో పెట్టి సంక్షోభం నుండి అభివృద్ధి వైపు చక చక అడుగులేస్తుందని, అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో ముఖ్యంగా దర్శి పట్టణంలో వైసిపి ప్రభుత్వం లో నిర్లక్ష్యంగా అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టును పూర్తి చేయాలన్న సంకల్పంతో నేను నిత్యం మీ సేవకురాలుగా పనిచేస్తున్నానుఅని అన్నారు. వారంలో ఆరు రోజులు ఇక్కడే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను. ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , గొట్టిపాటి రవికుమార్ సహకారంతో జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాను అన్నారు. ఇందులో భాగంగానే దొనకొండ ప్రాంతంలో వలసలు నివారించి అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సోలార్ పార్కు త్వరలో రూపుదిద్దుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, మహిళలు, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, దేవతి మహానంద, చిన్నా, వాసు, మధు, కర్నా శ్రీను తదితర నాయకులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల్లో ఆనందం నింపాలి: ఎస్పీ దామోదర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి తాళ్లూరు, ముండ్లమూరు పియస్ లను జ ఎస్పీ ఆర్. దామోదర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, మహిళా సహాయక కేంద్రం, స్టేషన్ పరిసరాలను పాత పోలీస్ స్టేషన్‌లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషనలలో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరగా దర్యాప్తు చేసి బాధితు లకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/పిల్లలకు సంబంధించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగ కుండా చూసుకోవాలని ఆదేశించారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసు కున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడునడత కలిగిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు శక్తి యాప్, సైబర్ మోసలపై, మాదకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై, రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ పై అవగాహన, సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే వాటిని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలాన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున సిబ్బంది ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం,ఓలేరు గ్రామానికి చెందిన డొక్కు వేంకటేశ్వర రావు రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు.వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీ ఎం ఆర్ యఫ్ కార్యాలయానికి పంపిం చారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి యల్ వో సి రూపం లో రూ.2,50,000 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని డొక్కు వేంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు యల్ వో సి రూపం లో మాజీ మంత్రి,మరియు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు.

## జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఎమర్జి - 2025



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల 19 జాతీయ టెక్నో కల్చరల్ ఫెస్ట్ -2025 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ రెండు రోజుల ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని జేఎన్టీయూ యూనివర్సిటీ ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏ ఎస్ ఎన్ చక్రవర్తి, మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమర్జి కన్వీనర్ డాక్టర్ సాధు నాయక్ సింపుల్ ను అందించగా మరొక కన్వీనర్ ప్రొఫెసర్ వై వి ఆది సత్యనారాయణ వందన సమర్పణను చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తానయ్య ,వివిధ విభాగాతిపతులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు, ఎస్ జిఐటిఎస్లు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణకు చేయవలసిన, చేయకూడని పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు తెలిపారు. వడగాల్పులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు.మార్చి మాసం నుండి జూన్ మాసం వరకు జిల్లాలో ఎండ తీవ్రత, వడగాల్పులు ఎక్కువగా ఉండే ప్రమాదం ఉన్నదని అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎండలో తిరగకుండా చల్లటి ప్రదేశంలో ఉండాలన్నారు. ఎండలోకి వచ్చేటప్పుడు టోపీలు గాని, గొడుగులు గాని వాడాలన్నారు. కాటన్ దుస్తులను ధరించాలని తెలిపారు. తెల్ల రంగు బట్టలను ఎక్కువగా వాడాలన్నారు. బయట పనులను ఉదయం గాని లేక సాయంత్రం గాని చూసుకోవాలని తెలిపారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీళ్లు, మజ్జిగ, గ్లూకోజ్ లను ఎక్కువగా తీసుకోవాలన్నారు. గదులలోకి వేడి ఎక్కువగా రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట్లో ఎవరికైనా ఒళ్ళు వెచ్చబడినట్లైతే వెంటనే డాక్టర్ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అశ్రద్ధ వహించరాదని అన్నారు. ఇంట్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ విషయాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా ప్రతి మండల కేంద్రాలలో 4 చలివేంద్రాల చొప్పున ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐఎస్‌ఎఫ్ సైక్లోతోన్ సభ్యులకు స్వాగతం పలికిన ముప్పలనేని



బాపట్ల, మేజర్‌న్యూస్: 50 మంది సైక్లిస్టు ఫిట్ ఇండియా కోసం కలకత్తా నుండి కన్యాకుమారి వరకు, 6,500 కిలోమీటర్ల సైకిల్ యాత్ర డిప్యూటీ కమాండెంట్ అసబ్ దేవాంగన్ సారథ్యంలో బాపట్ల కు చేరుకున్న సందర్భంగా బాపట్ల కమ్మ జన సేవా సేవా సమితి లో రెండు నిమిషాలు సేద తీరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమాండెంట్ మాట్లాడుతూ మార్చి10న కలకత్తా నుండి ప్రారంభించామని కన్యా కుమారికి ఈనెల 31 కి చేరుకుంటామని తెలిపారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్మగ్లింగ్ చేయకూడదని, ఆడపిల్లలను రక్షించి, ఆడపిల్లలను చదివించాలని, ఫిట్ ఇండియా కోసం శుక్రవారం మచిలీపట్నం నుండి బాపట్ల చేరుకున్నామన్నారు. వారికి కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చారు. స్వాగతం పలికిన వారిలో అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు, సెక్రెటరీ రామినేని వెంకటేశ్వరరావు, మానం భద్రయ్యా, రూరల్ సిఐ. కె.శ్రీనివాసరావు, మున్సిపల్ ఏ.ఈ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల అభివృద్ధికి చర్యలేవి

### పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లాలో 'స్వావల ంభన ఇండియా నిధి పథకం' ఏర్పాటుపై పరిశోధన, సర్వే, అధ్యయనం, దరఖాస్తు చేసిన సంస్థలు, కేటాయించిన, వాడిన నిధులు, విస్తరణ చర్యలు, అవగాహన కార్యక్రమాల అమలు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల శాఖ సహాయక మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే వివరణ ఇచ్చారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు పెరుదలకు పెద్ద యూనిట్లుగా మారడానికి 'స్వావలంభన ఇండియా నిధి పథకం' క్రింద రూ 50,000 కోట్లు ఈక్విటీ ఫండ్ ఏర్పాటుచేయబడిందని, దీని క్రింద 28-02-2025 నాటికి దేశం మొత్తంలో 577 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు లబ్ది పొందగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 సంస్థలు లబ్ది పొందాయని తెలిపారు. ఈ పథకం కేంద్రానిది కనుక రాష్ట్రాలకు నిధులు విడుదల చేయబడవని, జాబితాలో 60 రకాల నిధులు చేర్చబడ్డాయని, 577 సంస్థలకు రూ.10,979కోట్లు సహాయం అందజేయబడిందని, ఎన్‌ఎస్‌ఐసిఎఫ్‌ఎల్ సంస్థకు రూ. 1,722 కోట్లు ఇవ్వగా, రూ.1,642 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని సంస్థలు, పరిశ్రమ సంఘాలకు ఈ పథకం గురించి అవగాహన కల్పించుటకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల మంత్రిత్వ శాఖ, ఎన్‌ఎస్‌ఐసిఎఫ్‌ఎల్ సంస్థ వర్క్ షాపులను సమావేశాలను నిర్వహిస్తున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## మంత్రి ఫరూక్ సతీమణి మృతికి గొట్టిపాటి లక్ష్మీ సంతాపం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ సతీమణి షైనాబ్ మృతికి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సంతాపం తెలిపారు. షైనాబ్ మృతితో విషాదంలో ఉన్న ఫరూక్ కుటుంబానికి డాక్టర్ లక్ష్మీ సానుభూతిని తెలిపారు. ఫరూక్ కుటుంబానికి అల్లా మనోధైర్యాన్ని అందించాలని ప్రార్థించారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

**కొండెపి నియోజకవర్గంలో 85 మందికి సీఎం రిలీఫ్ ఫండ్**

**లబ్ధిదారులకు రూ.73 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**





టంగుటూరు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. కొండెపి నియోజకవర్గ పరిధిలోని 85 మందికి శుక్రవారం తూర్పు నాయుడుపాలెం లోని తన నివాసంలో రూ.73,35,558 విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు తన నియోజకవర్గంలో 218 మందికి రూ.2,12,05,140 విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి వచ్చిన ప్రతి అర్జీకి న్యాయం చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఆరోగ్య బీమా కల్పించడంతో పాటు ఎన్‌టిఆర్ వైద్య భరోసా ద్వారా 25లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేందుకు, ప్రతి కుటుంబం సాధికారత సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్వంత గృహాలు నిర్మించుకునేందుకు ఎస్సీ, బిసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటిజీ చెంచులకు లక్ష రూపాయల చొప్పున అదనపు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు చెప్పారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి కొండంత భరోసా





**ఒంగోలు నియోజకవర్గంలో 29 మందికి సిఎం రిలీఫ్ మంజూరు**

**చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద ప్రజల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 29 మందికి రూ.27లక్షల 56వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను శుక్ర వారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమ తమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారు లకు కొంత మేర ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందన్నారు.

# వైసిపి సర్పంచ్ టిడిపిలో చేరిక





**టిడిపి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి**

మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలం లోని పెద్ద నాగులవరం పంచాయితీ గ్రామ సచివాలయంను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద నాగులవరం గ్రామ సర్పంచ్ ఒర్సు వీరబాబు, ఆరుగురు వార్డు మెంబర్లు శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. వారికి కందుల నారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన వారిని తెలుగు దేశం పార్టీలోకిఆహ్వానిస్తున్నామని తెలుగు దేశంపార్టీ పట్ల కమిట్మెంట్ ఉన్న వారు ఎవరైనా పార్టీలో చేరవచ్చు అని అన్నారు. పెద్ద నాగులవరం సర్పంచ్, వార్డ్ మెంబర్లు తెలుగు దేశంపార్టీలోకి రావడం సంతోషం అని తద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## అన్ని మతాలను గౌరవించాలి







పొదిలి, మేజర్‌న్యూస్: రంజాన్ మాసం సందర్భంగా పొదిలి గీతాంజలి హై స్కూల్ నందు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మతాచారాన్ని గౌరవిస్తూ, పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థు లందరు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు చేసిన ఛైర్‌పర్సన్ కె. భాగ్యలక్ష్మి, స్కూల్ డైరెక్టర్స్ దుర్గా ప్రసాద్, కె. ప్రజ్వల, తెలిపారు.







శుక్రవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని దామచర్ల సక్కుబాయమ్మ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల సతీమణి నాగసత్యలత





## ప్రసన్నాంజనేయస్వామి గుడిలో శిద్దా లక్ష్మీ పద్మావతి పూజలు

దర్శి, మేజర్‌న్యూస్: ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళ సందర్భంగా మొదటిగా అద్దంకి రోడ్‌లోని శ్రీ సువర్చలా ప్రసన్నాంజనేయ స్వామి గుడిలో



పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. తదనాంతరం, కురిచేడు రోడ్‌లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు ధర్మపత్ని శిద్దా లక్ష్మీ పద్మావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ ఆర్యవైశ్య నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌ను కొనసాగించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను కనిగిరిలోనే కొనసాగించాలని దళిత ప్రజా సంఘాలు కనిగిరిలోని ఏఎస్డబ్ల్యుఓ శివ నాయక్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు, కటికల అగస్టీన్, గుడిపాటిపల్లి ఎంపీటీసీ నాగేశ్వరరావు, పలుకూరి భాస్కర్, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ, కనిగిరి ఎల్సిపి ఇన్చార్జ్ దమ్ము వెంకటేష్, వేము వెంకయ్య, కల్లు వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## ఎర్త్ అవర్ పాటిద్దాం: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: మార్చి 22న శనివారం ఎర్త్ అవర్ పాటించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చిన మేరకు శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ ఆవరణలో పురపాలక శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేలు జోసఫ్ మాట్లడుతూ ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా మార్చి 22 శనివారం రాత్రి 8.30 నుండి రాత్రి 9.30 గంటల వరకు అన్ని అనవసరమైన లైట్లను ఆపివేయడం ద్వారా 'ఎర్త్ అవర్'ను పాటించాలని కోరారు. ఒక గంట పాటు అనవసరమైన లైట్లను స్వచ్ఛందగా ఆపి వేయడం ద్వారా ఎర్త్ అవర్ ప్రచారం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఏకం చేస్తుందని, పరిరక్షణ మరియు స్థిరమైన పద్ధతులను దృష్టికి తీసుకురావడా నికి, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి సహాయపడుతుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొని ఎర్త్ అవర్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ మేనేజర్ ప్రసాద్, శానిటేరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గ్లోబల్ మహోత్సవ వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్లోబల్ మహోత్సవ టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ మీట్ 2025 వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాలలో ఒంగోలుకు చెందిన క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల మార్కాపురం పట్టణానికి చెందిన ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల మధ్య, అలాగే ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, మార్కాపురం పట్టణానికి చెందిన జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల మధ్య క్రికెట్ పోటీలు ఉత్సహపూరితమైన వాతావరణంలో జరిగాయి. ముందుగా ఈ పోటీలను ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. ఆటలు ఆడడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించడమే గాక ఆరోగ్యం గా జీవించేందుకు, మానసికంగా పరిణితి చెందేందుకు దోహద పడతాయని అన్నారు. గెలుపోటములను స్పోర్టివ్ గా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో జార్జి కాలేజీ పై ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు 29 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ ఆటలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఆసిఫ్, బెస్ట్ బౌలర్గా అంకమ్మరావు నిలిచారు. ఇందిరా ఇంజనీ రింగ్ కాలేజీ విద్యార్థులపై ఒంగోలుకు చెందిన క్విజ్ కళాశాల విద్యార్థులు 52 పరుగుల తేడాతో విజయం సాధించారు. బెస్ట్ బ్యాట్స్మెన్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రెండు అఖిల్, బెస్ట్ బౌలర్‌గా వర్ధన్ నిలిచారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ మహమ్మద్ అలీబెగ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్, ఎస్‌కె మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## 23న ఉచిత కంటి వైద్యశిబిరం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 23వతేది ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి,జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 23వతేది ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రి నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు ఉచిత కంటి వైద్యశిబిరం ఉపయోగించుకోవాలని బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు.

# గిరిజన విద్యార్థులకు ట్యూటర్‌ను ఏర్పాటు చేస్తాం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామ పంచాయితీ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ కుమారుడు రవి శేఖర్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. తన కుమారుడు రవి శేఖర్ పుట్టిన రోజు సందర్భంగా ఉలవపాడు ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న కోటిరెడ్డి గిరిజన కాలనీ చిన్నారులకు, వయోజనులకు శుక్రవారం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మనిషిని ఉన్నత స్థానంలో ఉంచేది విద్యానని, గిరిజన చిన్నారులు చక్కగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని ఆమె తెలిపారు. సాయంకాలం సమయంలో విద్యార్థులకు ట్యూషన్స్ చెప్పుటకు ఒక ట్యూటర్‌ను ఏర్పాటు చేస్తానని చెప్పా రు.హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను తమ వెంట పొలం పనులకి తీసుకొనిపోకుండా గిరిజన చిన్నారుల కు ప్రభుత్వం ఏర్పరిచిన ఆశ్రమ పాఠశాలను, గిరిజన సంక్షేమ వసతి గృహాలను వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లేళ్లపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఏబీఏపీ మార్టూరు అధ్యక్షునిగా నల్లపనేని ఏకగ్రీవం



మార్టూరు, మేజర్‌న్యూస్: అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ మార్టూరు శాఖ అధ్యక్షునిగా రాజుపాలెం గ్రామానికి చెందిన నల్లపనేని వెంకటరామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ మార్టూరు కార్యవర్గ సమావేశం స్థానిక ఘటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పాత కమిటీ కాలం పూర్తి కావడంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా రాజుపాలెం గ్రామానికి చెందిన నల్లపనేని వెంకటరామారావు, ఉపాధ్యక్షులుగా సీనియర్ గురుస్వామి ఆత్మకూరి రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా తిరుమల శెట్టి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా ఉయ్యాల సాంబశివరావు, ట్రెజరర్‌గా చిలుకూరు గోపి మరో 19మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జిల్లా కమిటీ చెందిన ఎం.అంకయ్య, తగెడ్త శ్రీకాంత్, సత్తిబాబులు వ్యవహరించారు. మార్టూరు కమిటీ గతంలో కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించిందని నూతన కమిటీ సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి మంచి పేరు తీసుకురావాలని ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షులు శంకరాచారి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు, బల్లికురవ, యద్దనపూడి మండలాలకు చెందిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వం

- ఆక్రమణ కంచె తీగ కట్ చేశారు, ఆక్రమణ తొలగించలేదు
- ప్రభుత్వ భూమి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల విన్నపం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోట్రావులపాడు రెవెన్యూ పరిధిలోని గోపాలపురం గ్రామంలోని సర్వేనెంబర్ 167/3లో 91 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణ గురైనది. ఆక్రమణ నుంచి కాపాడి ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా చూడాలని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణ చేసిన ప్రాంతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి చుట్టూ కంచే వేసిన తీగను తొలగించారు. కానీ ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని వెంటనే రెవిన్యూ అధికారులు ఆక్రమణలో ఉన్న కంచె రాళ్ళను తొలగించి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## శిద్దా యాత్ ప్రసాదం పంపిణీ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ సువర్చ లా సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి 55వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ ఆదేశాల మేరకు మండాది సుబ్బారావు కురిచేడు రోడ్ గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర పులిహోర, కేసరి, పెరుగు అన్నం పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో శిద్దా యాత్ అనిల్, వీర కొండలు, లోకేష్, వెంకట్రావు, శ్రీనుబాబు, వెంగయ్య, విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నూతన కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. తొలుత నూతన కమిటీ సభ్యులు సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. దేవస్థానం నూతన కమిటీ అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు బోయల్ల తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, దేవస్థాన కమిటీ అధ్యక్షులు కొప్పరపు వెంకట కోటా సత్యనారాయణ, కార్యదర్శి బాలు ఓబుల్ రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థాన కమిటీ మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లలను నూతన కమిటీ ఘనంగా సత్కరించారు.

## ఆటో బోల్తాపడి మహిళ మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని విజయగోపాలపురం మలుపు వద్ద ఆటో బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. కనిగిరి మున్సి పాలిటీ పరిధిలోని కాశిరె డ్డి కాలనీకి చెందిన మహిళా కూలీలు పీసీపల్లి మండలం తలకొండపాడులో మిరప కాయలు కోసేందుకు ఆటోలో వెళ్తున్నారు. మార్గమధ్యంలోని విజయగోపాలపురం మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇండ్ల లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాల య్యాయి. గాయపడిన వారిని స్థానికులు కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న ఎస్సై టి.శ్రీరామ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఆరంబాక గ్రామపంచాయతీ యేమినేని వారి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దాసరి రమణ మాస్టర్ కుమార్తె దాసరి రూప శ్రీ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుక్రవారం ఆరుంబాక పంచాయితీ ఆంజనేయస్వామి బొమ్మ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు కూతురు రూప శ్రీ పేరుమీద చలివేంద్రం ఏర్పాటు చేసిన రమణ మాస్టర్ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్ర మంలో యేమినేని కోటయ్య స్వామి, రమణ, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు

విధ్వంసం నుండి అభివృద్ధి వైపు రాష్ట్రం

సాధికార సారుదుల సేవలు వెలకట్టలేనివి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండల లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో శుక్రవారం ఆయన ప్రజా వేదిక నిర్వహించారు. 30మంది లబ్ధిదారులకు 39లక్షల విలువైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు మరో ఇద్దరికి తొమ్మిది లక్షల విలువైన ఎల్ఓసి లను అందజేశారు ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతి పత్రాలను సేకరించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు గడచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని పరిపాలనను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు ఇప్పటికే విద్యుత్ శాఖలో ప్రక్షాళన చేపట్టామని ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అద్దంకి నియోజకవర్గంలో 431 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు ఆయన తెలిపారు.స్థానిక తాసిల్దార్ రవిబాబు బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్‌బాబు టిడిపి సీనియర్ నాయకులు చేపూరి వాసిరెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్టవారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురుయాదవ్ పత్రి వెంకటరావు ఎంపీపీ ఇనుబర్ల ఎలమంద అన్ని శాఖల అధికారులు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాన్ని అందజేసిన ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ 09.09.2020న కోవిడ్‌తో మరణించిన జెఎస్ఎస్ రత్నకుమార్ రావు కుమారుడు యశ్వంత్‌కి కారుణ్య నియామకం క్రింద బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ అందజేశారు. మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హెడ్ కానిస్టేబుల్‌గా సుదీర్ఘకాలంగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ కోవిడ్ సమయంలో కోవిడ్‌తో మరణించడం బాధాకరమన్నారు. యశ్వంత్‌తో మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకొని అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏవో రామ్మోహన్‌రావు, డీపీఓ సిబ్బంది రవికిరణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఒంగోలు అభివృద్ధిలో రాజీపడొద్దు



నిధులకు ఢోకా లేదు, అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

ఒంగోలులో బాలుర కళాశాల వసతి గృహం,

సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లు మంజూరు

టెండర్లు పిలిచి త్వరగా పనులు చేపట్టాలి

ఒంగోలు అభివృద్ధిలో అధికారులు, కార్పొరేటర్లు భాగస్వామ్యం కావాలి

ప్రత్యేక సమీక్షలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అభివృద్ధిలో రాజీపడొద్దు, నిధులు తీసుకొస్తాం, సమన్వయంగా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పలు విభాగాల అధికారులకు సూచించారు. శుక్రవారం ఒంగోలులోని బికే కార్యాలయంలో మున్సిపల్ శాఖ, డీడీ సోషల్ వెల్ఫేర్ అధికారులు, కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. ఒంగోలు నగరానికి మంజూరు కాబడిన సోషల్ వెల్ఫేర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ రూ 6.00 కోట్లతో మంజూరు కావడం జరిగిందన్నారు. దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కాలేజీ నందు స్థలం కేటాయించడం జరిగిందని, కాబట్టి త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తూర్పుపాలెంలో సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ 3,7లు కూడా రూ.3.00 కోట్లతో నూతన భవనాలు మంజూరు జరిగిందని తెలిపారు. ఆ హాస్టల్స్ కూడా పివిఆర్ బాలుర స్కూల్ సమీపంలో స్థలం ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. తదుపరి కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మీ డివిజన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలు ఉంటే త్వరగా పూర్తి చేయాలని కోరారు. నగరఅభివృద్ధికి మీరందరూ సహాయ సాహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మణ్ నాయక్, ఈఈ భాస్కర్ రావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్స్, అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లుపై హర్షం

అంబేద్కర్ విగ్రహానికి ఎంఎస్‌పిఎస్ పాలాభిషేకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మాదిగలు 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటంకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గురువారం అసెంబ్లీలో బిల్లు పెట్టడం హర్షనీయమని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. శుక్రవారం ఒంగోలులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, పత్రా బంగారం, డొక్కా శ్రీనివాసరావు, గంగవరపు శేఖర్, మహేష్, మహజన పార్టీ రాష్ట్ర నాయకులు పాలడుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించాలి

స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి తాళ్లూరు పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, మహిళా సహాయక కేంద్రం, స్టేషన్ పరిసరాలను మరియు పాత పోలీస్ స్టేషన్‌లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషనలలో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ సూచించారు. చెడునడత కలిగిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు శక్తి యాప్, సైబర్ మోసలపై, మాదకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై, రోడ్డు భద్రత నియమాలు మరియు హెల్మెట్ పై అవగాహన, సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను తెలియజేసే వాటిని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు తెలపాలని అన్నారు. ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి: చైర్మన్ వై.రామకృష్ణారెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థుల ఆట పాటలతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై. సత్యన్నారాయణరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకులకు ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ వై. రామకృష్ణరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి ఉన్నత భవిష్యత్తు కోసం మా కళాశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో కళాశాలలో రెండు కంపెనీలతో జరిగిన ఉద్యోగ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఉద్యోగ నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ టి.రాజశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి టి.రాజేంద్రబాబు, ఉపాధ్యాయ, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీశైలం ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం దోర్నాల ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. శ్రీశైలం ఘాట్ రోడ్లోలో తుమ్మల బైలు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్ బ్రేక్ డౌన్ అయింది. ఉదయం 8:40 నుంచి మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాలరాకపోకలు నిలిచిపోయాయి. తుమ్మల బైలుకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మలుపు వద్ద ఇసుక లోడ్తో వెళ్తున్న లారీ రహదారి పైనే నిలిచిపోయింది. దీంతో ఇరువైపులా వచ్చి పోయే వాహనాలన్నీ ఒక్కసారిగా ఘాట్ రోడ్లో ఆగిపోయాయి. దాదాపు మూడు గంటలు పైగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న దోర్నాల ఎస్సై వి.మహేష్ తన సిబ్బందితో వెళ్లి ట్రాఫిక్ సమస్యను చక్క దిద్దడంతో వాహనాలు ముందుకు కదిలాయి. ప్రయాణికులు యాత్రికులు ట్రాఫిక్ ను క్రియేట్ చేయడంతో ఎస్సైని పోలీసులను ప్రయాణికులు యాత్రికులు అభినందించారు.



తాతయ్యకు

# 28వ వర్ధంతి ఘన నివాళి

బడుగు, బలహీనవర్గాల
ఆశాజ్యోతి, నిష్కళంక రాజకీయాలకు
నిలువెత్తు రూపం, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో
అవినీతి మరక అంటని ఆదర్శప్రాయులు,
చేపట్టిన పదవులకే గౌరవం తెచ్చిన
మాజీ మంత్రి వర్యులు,
స్వర్గీయ 'గొట్టిపాటి హనుమంతరావు' గారి
ప్రస్థానం సదా ఆచరణీయం.
ఎల్.ఎం.బి. బ్యాంక్ ఛైర్మన్‌గా,
సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా,
ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా,
మార్టూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా
ఆయన సాగించిన రాజకీయ ప్రస్థానం అందుకు
ఆదర్శనీయం.
నాడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
మంత్రి వర్గంలో పౌర సరఫరాల
శాఖా మాత్యులుగా, మచ్చలేని మనిషిగా
నిస్వార్థ రాజకీయ నాయకునిగా
నిరూపించుకున్నారు. అందుకే మాకు
దైవసమానులు. ఆయన చూపిన మార్గం
అనుచరణీయం.
వారు భౌతికంగా దూరమై 28 వసంతాలు
గడిచిననూ, సదా వారిని స్మరించుకుంటూ...



జననం:
1-6-1945

మరణం:
22-03-1997

## కీ॥శే॥ గొట్టిపాటి హనుమంతరావు గారు

మాజీ మంత్రి వర్యులు



## డాక్టర్ శ్రీ గొట్టిపాటి లక్ష్మి గారు

దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి

# పోలీసు శాఖకు క్రమశిక్షణ పునాదిరాయి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ శాఖకు క్రమశిక్షణ పునాదిరాయి అని ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతుకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొని వీక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి వున్న శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ నిర్వహించే విధులలో ప్రిజనర్ ఎస్కార్ట్ విధులు కీలకమైనవన్నారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వ్యవహరించినా, ప్రలోభాలకు లోనైన ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోలీస్ శాఖ ప్రతిష్ట భంగం వాటిల్లే విధంగా సిబ్బంది వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్రమశిక్షణ అనేది పోలీస్ శాఖకు పునాదిరాయి లాంటిదన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో మెలుగుతూ పై అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణ క్లిష్టతరమైనదని, అంతే బాధ్యతాయుతమైనదని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. విధినిర్వహణలో శాఖ పరంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎంత కాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలను సిబ్బంది తెలియపరచగా వెంటనే ప్రతి సమస్య గురించి కూలంకషంగా చర్చించి సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఏ.ఆర్.డి.ఎస్.పి విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సామాజిక విప్లవానికి చిరునామా కూటమి ప్రభుత్వం



అద్దంకి, మేజర్‌న్యూస్: సామాజిక విప్లవానికి చిరునామా కూటమి ప్రభుత్వమని తెదేపా ఎస్సీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ను ఏ బి సి గా వర్గీకరించినందుకు కూటమి ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు. ఈ ఈ సందర్భంగా వలపర్ల సుబ్బారావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత మాదిగలపై ఉందన్నారు. పూనూరు నరేంద్ర మాట్లాడుతూ వైకాపా నేతలు వర్గీకరణకు వ్యతిరేకంగా వ్యవహరించారని, మాదిగలను మోసం చేసిన పార్టీలకు ఎలక్షన్స్ లో సరైన బుద్ధి చెప్పామని రాబోయే ఎలక్షన్స్ లో కూడా అదే పాత్ర పోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద నాగేశ్వరరావు, పసుమర్తి సామేలు, అమర్తపూడి చిన్న, నాగరాజు, ఎమ్మార్పీఎస్ పూనూరి రమేష్, పూనూరి నెహేమియా, చక్రవర్తి, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై శిక్షణ




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల లో వర్మీ కంపోస్ట్ యూనిట్ అధికారులు మర్రిపూడి, గోపాపురం ప్రాంత రైతులకు శుక్రవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఎస్సీ సబ్ ప్లాన్ 2024-25 లో భాగంగా వర్మీ కంపోస్ట్ లోని పోషక విలువలు, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ అనేది సేంద్రియ వ్యర్థాలను వాన పాముల ద్వారా విచ్ఛిన్నం చేయడంతో తయారయ్యే సహజ ఎరువు. ఇది మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పర్యావరణానికి మేలు చేస్తుంది నీటిని నిలుపుకొనే సామర్థ్యాన్ని పెంచుతుందని మట్టి నిర్మాణాన్ని మెరుగుపరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్మీ కంపోస్ట్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం లత, వర్మీ కంపోస్ట్ యూనిట్ మేనేజర్ డా. కె. హేమ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ కేంద్రంలో 30 మంది నమోదు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పెదరాజుపాలెం సచివాలయంలో శుక్రవారం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసి 30మందికి ఆధార్ నమోదు చేశారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని పెదరాజుపాలెం, తిమ్మరాజుపల్లె, ఎగువపల్లె, నలజనంపాడు గ్రామాలకు చెందిన 0 నుండి 6 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఆధార్ క్యాంపులో చిన్నపిల్లల ఆధార్ నమోదు సహ పలువురికి చెందిన చిరునామా మార్పులు,పేర్లు తదితర సవరణలు చేసినట్లు మొత్తం 30మందికి ఆధార్ నమోదు సవరణలు చేసినట్లు సచివాలయం సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి, ఆధార్ నమోదు డిజిటల్ అసిస్టెంట్ మమత, సచివాలయ వ్యవసాయ సహాయకులు అఖిల్, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌రావు యాదవ్‌కి పాశం వెంకటేశ్వర్లు ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పామూరు గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు మోరబోయిన హుస్సేన్ రావు యాదవ్ భౌతికాయానికి నివాళులు అర్పించిన సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు హనుమంతునిపాడు మండల మాజీ జడ్పిటిసి సభ్యులుపాశం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.పెద్దన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## జగన్మోహనరెడ్డిని కలసిన మితికేల వరుణ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డిని మండలంలోని డిజిపేట పంచాయతీ ఒబ్బిరెడ్డిపల్లెకు చెందిన యువనాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ ఐటి చెన్నై వింగ్ మితికేల వరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తాడేపల్లిని జగన్మోహనరెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి కనిగిరి నియోజకవర్గంలో వైసిపి అభివృద్ధికి చేస్తున్న కృషి విస్తృత ప్రచారం చెన్నైలోని తెలుగు ప్రజలతో సమావేశం పలు విషయాలను వివరించారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అదేవిధంగా ఎన్నికల హామీలను అమలుచేయక పోవడం గతంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి వైసిపి అభివృద్ధికి మరింత కృషిచేయాలని సూచించి అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంపై రైతులకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంపై సర్పంచ్ కె.వెంకట సుధారాణి అధ్యక్షతన రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర్లరావు, తహశీల్దార్ టి.శ్రీనివాసులు, వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం చాగొల్లు వద్ద అమ్ముకోవాలని, ప్రభుత్వం వారు క్వింటాకి 2320 మద్దతు ధర కల్పించుటం జరిగిందని తెలిపారు.రైతులందరు ఈఅవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సుమలత, ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం సీఈఓ తిరుమలరావు, రైతులు లక్కంరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోసిబోయిన బోర్లు

**- పట్టించుకోని అధికారులు**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతనాగులవరం గ్రామంలో గల ఇందిరమ్మ కాలనీలో రెడ్డి బజార్‌లో నాలుగు నెలలుగా నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, ఆ వీధిలో గల నీటి బోరు కాలిపోయి నాలుగు నెలలు అవుతున్న అధికారులు పట్టించుకోలేదని ప్రజలు తెలిపారు. మోటారు కాలిపోవడంతో పశువులకు నీటి ఇబ్బంది అధికంగా ఉండి మోసుకోలేక ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి మోటారు ఏర్పాటు చేసి నీరు వచ్చేల చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.





## ఆన్‌లైన్ మార్కెటింగ్ పై శిక్షణ

అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళలు తయారుచేసిన వస్తువులను ఆన్లైన్లో మార్కెటింగ్ చేసుకొనుటకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఏపిఎం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు మండలాలకు చెందిన వివోఏలు హాజరు కాగా డి పి ఎం ఎల్ హెచ్ రవీంద్ర హాజరై పలు విషయాలను వివరించారు. మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్లైన్ మార్కెట్ ద్వారా అమ్మకం చేసుకొనుటకు ఓ ఎన్ డి సి టాప్ నందు రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఆన్లైన్ నందు వేరు వేరు జిల్లాల నుండి వచ్చిన ఆర్డర్ల ప్రకారం వారికి అవసరమైన వస్తువులను పంపుటకు ప్యాకింగ్ చేసే విధానాన్ని డెలివరీ ప్రాసెస్ విషయాలను తెలియజేశారు. ఓఎన్డిసి యాంకర్ పర్సన్ సురేష్ వాళ్ళ విషయాలపై శిక్షణ ఇచ్చారు.

## గిరిజనుల అభ్యున్నతికి కృషి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: గిరిజనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తారని టిడిపి టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు ఐటిడిఏ ద్వారా అందించే తొమ్మిది రకాల పోషక ఆహార పదార్థాలను ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశం ప్రకారం చిన్నారుట్ల, పెద్దరుట్ల గిరిజన చెంచు కుటుంబాలకు వారికి తొమ్మిది రకాల ఆహార పదార్థాల గల సరుకులు పంపిణీ చేశారు. గిరిజనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. గిరిజనులను చైతన్యపరిచేందుకు గిరిజన యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు వారి అభ్యున్నతికి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్పడుతున్నారు. గిరిజన గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొచ్చు వీరారెడ్డి, షేక్ మంజూరు, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, ఐడిబిఐ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాన్ని డిపిఓ పద్మ ఆకస్మిక తనిఖీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సచివాలయంను ఒంగోలు డి.పి.ఓ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ శుక్రవారం ముండ్లమూరు గ్రామ సచివాలయమును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఇంటి పన్నులు వసూళ్ళ 100శాతం చేయాలని సూచించారు, గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు.

## నేడు ప్రజాదర్బార్

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు. .సమస్యలు తెలియజేసేందుకు వచ్చేవారు అర్జీ మీద ఆధార్ నెంబర్, సెల్ నెంబర్ తప్పనిసరిగా నోట్ చేసి జిరాక్స్ తీసుకురాగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు.



## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో కవితా దినోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తుఫాన్ పేట నందు గల మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం కవితా దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహింపబడింది. ఈ సందర్భంగా చినగంజాం సాహితీ వేత్త అయిన శ్రీరామచంద్రమూర్తిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. పాఠశాలలోని మూడు వందల మంది విద్యార్థులకు మరియు బోధన,బోధనేతర సిబ్బందికి తెలుగు సాహిత్యంలోని గొప్పతనాన్ని గురించి తెలుగు నేర్చుకోవలసిన ఆవశ్యకత ను గురించి ఎంతో గొప్పగా శ్రీరామచంద్రమూర్తి వివరించారు. తదుపరి తనచే రచింపబడిన అనేక కవితలను అత్యంత మధురంగా గానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులంతా వారి కవితలకు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సి.నారాయణ స్వామి కూడా కవితా గానం చేశారు. శ్రీరామచంద్రమూర్తి విద్యార్థులకు చక్కని మానసిక బోధనను కూడా చేయటం జరిగింది. చివరిగా శ్రీరామచంద్ర మూర్తికి పాఠశాల ఉపాధ్యాయులచే ఆత్మీయమైన సత్కారం చేయడం జరిగింది.

## మసీదులకు పండ్ల పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ విందులో భాగంగా వైయస్సార్ సీపీ బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పంపిన అరటి పండ్లు, ఖర్జూర పండ్లు, యాపిల్ కాయలను వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె జాకీర్ హుస్సేన్ (తాజ్ ) కర్లపాలెంలోని నాలుగు మసీదులకు, నాగరాజు పాలెం, ప్యారలి, గణపవరంలోని మసీదులలో ముస్లిం మత పెద్దలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు ఆట్ల నాగేశ్వరరెడ్డి నాయకులు ఎంపీటీసీ సభ్యుడు ఎస్.కె ఆసిఫ్ అలీ, మనోహర్, జానీ, రామరాజు తదితరులు ఉన్నారు.

## అక్షరాస్యులను చేసేందుకు ఉల్లాస్




కర్లపాలెం, మేజర్‌న్యూస్: చదువు రాని వయోజనులకు 15 సంవత్సరాలుపై బడిన వారికి రోజు వారీ పనుల్లో ఉపయోగపడేలా చదవడం ,రాయడం, లెక్కలు చేసుకోవడం నేర్పించడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యమని ఏ పి ఎం శ్రీనివాసులురెడ్డి అన్నారు. కర్లపాలెం మండల సమాఖ్య కార్యాలయంలో యానిమేటర్లకు సమావేశం నిర్వహించారు. ఈ నెల 23 న చదువు నేర్చుకున్న వారు ఆయా గ్రామాలలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో కానీ ఆయా గ్రామాలలో అనువైన చోట ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటలలోపు పరీక్ష ఉంటుందన్నారు.ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ అధికారిక ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారని శ్రీనివాసులురెడ్డి వివరించారు.కార్యక్రమంలో వయోజన విద్యా సూపర్వైజర్ సి హెచ్ శివరామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఫార్మసీ ప్రతిభోత్సవ్ ఫెస్ట్ ప్రారంభం






బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో రెండు రోజుల ఫార్మసీ ప్రతిబొత్సవ్ టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ శుక్రవారం ప్రారంభించారు కళాశాల ప్రిన్సిపల్ టి ఐ గోపాలకృష్ణ. ముఖ్యఅతిథిగా జి.కిషోర్ బాబు (జనరల్ మేనేజర్ లైలా న్యూట్రేసికల్స్ విజయవాడ) పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ లో తరచూ పాల్గొనాలని, జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ట్రెండ్ కు తగ్గట్టుగా ఫార్మసీ కోర్సులో, భవిష్యత్తులో రాబోయే మార్పులకు అనుగుణంగా తమను తాము తయారు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ టి. ఇ. గోపాల కృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులు తోటి వారితో పోటీ పడుతూ ముందుకు సాగాలని కోరారు. బిఇసి. అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఫార్మసీ కళాశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి చదువు ముగించుకొని బయటికి వెళ్లే లోపు ఉద్యోగం సాధించాలని, అదే లక్ష్యంగా చదవాలని విద్యార్థు లను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్లో క్విజ్, ఎక్స్పో అండ్ ఇన్నోవేషన విభాగాలలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ కె. రాజలక్ష్మి, సెక్రటరీ మానం నాగేశ్వరరావు. వైస్ ప్రెసిడెంట్లు : వెంకట్రావు, చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ వెంకయ్య చౌదరి, ట్రెజరర్ వీర బ్రహ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయంలో వయోజన విద్యపై సమీక్ష

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గల వెలుగు ఆఫీస్ నందు వయోజన విద్యా శాఖ డిఆర్డిఏ బాపట్ల జిల్లా ఉల్లాస్ నవ భారత సాక్షరతా కార్యక్రమము శుక్రవారం నిర్వహించడం జరిగింది. 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్' (ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి) చదువురాని వయోజనులకు (15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు గల వారు), వారి రోజువారీ పనుల్లో ఉపయోగపడేలా, చదవడం, రాయడం లెక్కలు చేసుకోవడం నేర్పించడమే 'ఉల్లాస్ నవ భారత సాక్షరతా కార్యక్రమము' ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో మన రాష్ట్రంలో గత నవంబరు నుండి అమలు జరుపతున్నాయి. మండలంలో 'స్వయం సహాయక బృందాలలో మొదటి విడతలో చదువురాని 530 మంది మహిళలను గుర్తించి వారికి, వారి గ్రూపులలోనే ఉన్న చదువుకున్న



మహిళలతో చదువు చెప్పించడం జరిగింది. నూతనంగా 'ఉల్లాస్ అక్షరాస్యతా కేంద్రాల' ద్వారా చదువు నేర్చుకున్న మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం' అని 'వయోజన విద్యా శాఖ' పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కె. అంజి బాబు, ఎం ఇ ఓ సుబ్బయ్య, సీడీపీఓ ఝాన్సీ, వెలుగు 'సి సి' లు, వివిధ గ్రామాల యానిమేటర్లు, వాలంటీర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దేశమాత దాశ్య శృంఖలాలను తెంచేందుకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్ సింగ్ జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. పోలవరం క్రాస్ రోడ్డు వద్ద గల వేద ఫార్మా కాలేజీలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొడుతూ, దేశ ప్రజలను బానిసలుగా చూస్తూ, అమానుషమైన పాలన సాగిస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఈ దేశం నుంచి తరిమికొట్టాలని భగత్ సింగ్ నాయకత్వంలో యువత ఆనాడు విరోచిత పోరాటాలు సాగించారని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను సాధించేందుకు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువతరం




ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాలేజి ప్రిన్సిపాల్ ప్రవీణ్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. యువతకు దేశ భక్తి భావాలు కలిగిస్తున్న డివైఎఫ్ఐని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బోడపాటి హనుమంతరావు పాల్గొన్నారు.



## సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సూరావారిపల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం నాడు స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ, పై అధికారులకు సమాచారం ఇస్తూ, సమయాన్ని పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకపోవాలని తెలియజేశారు. అలాగే జిఎస్‌డబ్ల్యూఎస్ యాక్టివిటీస్‌కు సంబంధించి సమీక్ష నిర్వహించి సిబ్బందికి సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఫీల్డ్‌లో పనిచేసే సిబ్బంది స్థానిక డిడిఓకు సమాచారం అందించి మూవెంట్ రిజిస్టర్‌లో సమాచారాన్ని తెలియపరుస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబివిలో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ



ముండ్లమూరు, మేజర్ న్యూస్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ముండ్లమూరు నందు 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ ఎం.పి.సి నందు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏ.సునీత తెలిపారు. సమగ్ర శిక్ష ఎస్పిడి బి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11వ తేది వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 7,8,9,10,12 తరగతులలో మిగులు సీట్ల భర్తీకి బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరిచనున్నట్లు పేర్కొన్నారు. ఏపి కేజీబివి ఏపిసిఎఫ్ ఇన్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు.

## చరవాణిలు అందించిన పట్టణ సిఐ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల ప్రజలు చరవాణి చోరీ కి గురై బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా చరవాణి వివరాలు, ఐ ఎం ఈ ఐ నెంబర్ వివరాలు తీసుకొని వారి వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా పురోగతి చేసి ఐదుగురు బాధితులకు చరవాణి అందించారు పట్టణ సీఐ రాంబాబు. చరవాణి స్వీకరించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి బాపట్ల పట్టణం నుండి బండి రాకేష్, కె గోపీచంద్, కె రామ్ చరణ్ తేజ్, ఏ శ్రీనివాసరెడ్డి, చెరుకూరు గ్రామం డి బ్రహ్మయ్య శుక్రవారం చరవాణి స్వీకరించారు.

# విశాఖ సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీకి సంఘీభావం తెలిపిన జిల్లా పోలీస్

బాపట్ల, మేజర్‌న్యూస్: యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ కలకత్తా నుండి కన్యాకుమారి వరకు జరుగుతున్న సిఐఎస్ఎఫ్ విశాఖపట్నం సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శుక్రవారం బాపట్ల జిల్లాలో ప్రవేశించి జాతీయ రహదారి 216 మార్గంలో పెనుమూడి వారధి నుండి చీరాల వరకు జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించి దారి పొడవున తగిన ఏర్పాట్లు చేసినారు. ఈ సందర్భంగా బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికి, తగిన ఏర్పాట్లు చేయటం జరిగిందని, మార్చి 10న సిఐఎస్ఎఫ్ రైసింగ్ డే ని పురస్కరించుకొని సముద్రతీర ప్రాంతమైన కలకత్తా నుండి కన్యాకుమారి వరకు తీర ప్రాంత భద్రత, భేటీ బచావో బేటి పడావో,





ఫిట్ ఇండియా, శుభ్రత పరిశుభ్రత, యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే ఈ ఐదు నినాదాలతో వారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం జిల్లాలో ప్రవేశించడం జరిగిందని వీరు చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి మద్దతుగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా డిఆర్ఓ గంగాధర్ గౌడ్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ విఆర్ వైజాగ్ కమాండెంట్ హర్షిత్ దైవానంద్ మాట్లాడుతూ ప్రతిరోజు 150 కిలోమీటర్ల వరకు సైకిల్ ర్యాలీ చేస్తున్నామని మొత్తం 85 మంది సభ్యులలో 8 మంది మహిళలు కూడా ఉన్నారని శుక్రవారం బాపట్ల జిల్లాలో దారి పొడవునా ప్రజలు కూడా సాదరంగా ఆహ్వానం పలికారని పోలీస్ సిబ్బందికి కావాల్సిన ఏర్పాటు చేసినారని మేము చేస్తున్న కార్యక్రమంలో ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి కి ధన్యవాదాలు తెలిపారు.



## పాముురుపల్లె నుండి గిద్దలూరుకు రోడ్డు వెయ్యాలి

### సిపిఎం నాయకులు బి.నరసింహులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత 15 ఏళ్ల క్రితం పాములపల్లి నుండి గిద్దలూరుకి వెళ్లే రోడ్డు తారురోడ్డు వేసి నిర్మించడం జరిగిందని అది ఇప్పుడు గుంతలమయం అయిపోయి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిందని కంకర అంత లేచి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిందని సిపిఎం నాయకులు బి.నరసింహులు అన్నారు. ఈ గ్రామంలో రైతాంగం భవన నిర్మాణ రంగంలో పనిచేసే పెయింటర్స్ ఎక్కువమంది ఉన్నారని నిత్యం టౌన్‌కు రావాల్సింది ఉంటుందని ఈ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహనాలు పంచర్లు అవుతున్నాయని అన్నారు దీనిద్వారా రోజువారి కూలి పని చేసుకుండే భవన నిర్మాణ పెయింటర్లు ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి పాములపల్లి నుండి గిద్దలూరుకి గుంతల మయంగా మారిన రోడ్డును నిర్మించాలని అన్నారు. ఈ రోడ్డును సందర్శించిన వారిలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు జే.ఆవేలు ఎం.భాస్కర్, బాబురావు, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు బిజెపి నాయకులు ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిషోర్ ఆకస్మిక మరణం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో చాకలి వీధిలో వారి ఇంటివద్ద ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పులమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వర్మి కంపోస్ట్ సందర్శన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పి నాయుడుపాలెం గ్రామపంచాయతీలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను శుక్రవారం చీమకుర్తి మండల విస్తరణాధికారి పి.అజితా వర్మి కంపోస్ట్ తయారీకి వానపాములను కంపోస్ట్ పిట్లలో వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకర్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అంజి రెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి పి.శంకర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హుస్సేన్‌రావుకు టిడిపి నేతల సంతాపం

### నివాళులర్పించిన నూకసాని, ఉగ్ర, పువ్వాడి



పామూరు మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్ పార్థివ దేహానికి శుక్రవారం మోపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు భౌతికాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు మరులులేనివని కొనియాడారు. యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు, (బిల్డర్) పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్, గుంటు పల్లి శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, షేక్. గౌస్ బాషా, షేక్. హాజీ గౌస్, పారా వెంకటే శ్వర్లు, మన్నం రమణయ్య, దయండే శివశంకర్, ఆరెకొండ హరిప్రసాద్, చుంచు కొండయ్య, మోరుబోయిన నరసింహారావు, డోలా శేషాద్రి, దేవరపు మాల్యాద్రి తదితరులు భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బత్తాయి తోటలను సందర్శించిన ఉద్యానవన అధికారి

**'సూర్య' కథనానికి స్పందన**



పామూరు, మేజర్‌న్యూస్: కళ్ళెదుటే ఎండుతున్న బత్తాయి చెట్లు. ఎందుకు ఎండుతున్నాయో అర్థం కాక అన్నదాత నిరాశ అనే శీర్షికన శుక్రవారం సూర్యలో ప్రచురితమైంది. స్పందించిన పామూరు ఉద్యాన శాఖ అధికారి కుసుమ మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో బత్తాయి సాగు చేసిన రైతుల తోటలను పరిశీలించారు. బత్తాయి చెట్లకు సిలింద్రాలు వ్యాప్తి చెంది వేర్లు కూలి పోతున్నాయన్నారు. భూమిలో తడి ఎక్కు వైనపుడు వేర్లకు కావలసినంత గాలి లభించకపోవడం వలన వేర్లు దెబ్బతిని చనిపోతున్నాయి అన్నారు. నివారణ చర్యలు పాటించి చెట్లను కాపాడుకోవాల న్నారు. పదేళ్లు కష్టపడి కాయలు కాస్తున్న సమయంలో చెట్లు చనిపోతున్న విషయాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి 15వ వార్షికోత్సవ తిరునాళ్ల



పొదిలి, మేజర్ న్యూస్ : మండలంలోని ఏలూరు మూసి బ్రిడ్జి వద్ద కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి, వరసిద్ధి వినాయకస్వామి వారి 15వ వార్షికోత్సవ తిరునాళ్లు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అభయాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. కొబ్బరి కాయలు కొట్టి తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ కార్యనిర్వహకులు ధర్మవరపు ప్రసాద్‌రెడ్డి ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు గోము ఆకు పూజ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం జిల్లా టిడిపి నాయకులు ఉలవ వెంకట గోపి ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే వివిధ ధార్మిక సంఘాలు భక్తులకు పులిహార, పెరుగన్నం, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. రాత్రికి భక్తుల వినోదార్థం టిడిపి, వైసీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటుచేసి కోలాటం, బ్రహ్మంగారి నాటకం వంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ టీ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ వివేమన తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వల్లూరు చెరువులో చేప పిల్లలను వదిలిన మత్స్యశాఖ అధికారులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా మత్స్య శాఖ అధికారులు మండలంలోని వల్లూరు చెరువులో 53,000 చేపల పిల్లలను వదిలారు. బొచ్చ, రాగి గండి, మోసు చేప పిల్లలను వదిలి వల్లూరు సొసైటీకి అప్పచెప్పారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఏ.చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ చెరువులో వదిలిన చేప పిల్లల వలన అవి పెరిగి పెద్దయి పట్టిన తర్వాత వాటి వలన సొసైటీకి లాభము చేకూరుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.శ్రీను, టంగుటూరు మత్స్య శాఖ అభివృద్ధి అధికారి యనమదన్ని రవికుమార్, సింగరాయకొండ మత్స్యశాఖ అధికారి ఎస్‌విఎస్, వర్షిణి, పలువురు మత్స్య శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, మత్స్య శాఖ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన రబ్బాని



పొదిలి ,మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం వైకాపా మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాష తాడేపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ మర్యాదపురం కలిశారు. భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, పార్టీ అభివృద్ధి కోసం గట్టి కృషి చేయాలని జగన్ కోరారు.



## అంగన్వాడి కేంద్రానికి టీవీ బహూకరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 18 బ్లాక్‌లో గల అంగన్వాడి పాఠశాలలో దైవశ్రీ సిందే శివాజీ స్వామీజీ రూ.20వేలు విలువ చేసే టీవీని మార్కాపురం టిడిపి నాయకులు కందుల వేణు గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా కందుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేవాన్ష్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. టీవీని అందచేసిన శివాజీ స్వామి మరెన్నో సేవా కార్యక్రమాల్లో ముందు ముందు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఖలీద్, షేక్ మహమ్మద్ అలీ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ కమిషనర్ రామ్‌శంకర్‌ను కలసిన రంతుల్లా



పామూరు, మేజర్‌న్యూస్:మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్‌గా ఇటీవల బాధ్యతల స్వీకరించిన రామ్ శంకర్ ను టిడిపి నాయకులు నుచ్చుపొద పిషర్ మెన్ సభ్యులు కౌలురి ఖాజా రంతుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం విజయవాడలోని మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయంలో కలిసి పలు విషయాలు వివరించారు.

## బ్యాంకుల నిర్వీర్యం చేసే విధానాలను ప్రభుత్వం మానుకోవాలి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బ్యాంకుల నిర్వీర్యం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని బ్యాంకుల ప్రవేటీకరణ ఆపాలని, బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలని ఉద్యోగ,కార్మిక, ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సందర్భంగా డిమాండ్ చేశాయి. బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా సిఐటీయు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియూ మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె.అక్బర్, సిహెచ్ శ్రీను,రైతు సంఘం మండల కార్యదర్శి బి శ్రీనివాసరావు, కెవిపిఎస్ మండల నాయకులు టి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య, పి ఏడుకొండలు కౌలు రైతు సంఘం నాయకులు, రజక వృత్తిదారులసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళకు పటిష్ట బందోబస్తు

## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

### డా. సాగర్‌తో కలిసి స్వామికి ప్రత్యేక పూజలు



దర్శి, మేజర్‌న్యూస్ : దర్శిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శుక్రవారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా , బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఎ. ఆర్ దామోదర్, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు అధికారులతో క్రమపద్ధతిన సమీక్ష నిర్వహించామని, అసాంఘిక చర్యలకు అవకాశం లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, దర్శనంలో భక్తులు తోపులాటలు లేకుండా తీరునాళ్లు ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తిరునాళ్లు జరిగే ప్రాంతంలో సిసి కెమెరాల,డ్రోన్ కెమెరా నిఘా ఏర్పాటు చేసేమన్నారు.

## దర్శి పోలీస్‌స్టేషన్ తనిఖీ

అనంతరం దర్శి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పీ ఆఫీసులను తనిఖీ చేశారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేర నియంత్రణ, నేరాల ఛేదన, శాంతి భద్రతల అంశాలపై డిఎస్పీ లక్ష్మినారాయణ ని ఆరా తీశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, వృద్దులు, చిన్నపిల్లల ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మినారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర,దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సిఐ అసన్, దర్శిముండ్లమూరు, తాళ్లూరు ఎస్సైలు మురళి, నాగరాజు,మల్లిఖార్జున్ సిబ్బంది ఉన్నారు.

# వివాదస్పద భూమిని పరిశీలించిన తహాశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె రెవెన్యూ పరిధిలో బెంగుళూరు కడప విజయవాడ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి వివాదాస్పదంగా ఉన్న పెదగోగులపల్లె రెవెన్యూ లోని సర్వేనెంబర్లు 793, 794 భూమిని శుక్రవారం మండల తహాశీల్దార్ డి.మంజునాథరెడ్డి పరిశీలించారు. వివరాలకు సర్వేనెంబర్ 793,794 భూమి గతంలో చీదరత్తమ్మకు పెద్దల నుండి సంక్రమించి ఆమె పేరుమీద ఉండగా గ్రామానికి చెందిన మన్నెమోహన్ అనే వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి 794సర్వేనెంబరులో భూమి ఉన్నట్లు తనపేరుమీద ఆన్లైన్ చేయించుకున్నట్లు భూమి చీదరత్తమ్మ హక్కుదారులు కాగా అక్రమంగా ఆక్రమించుకుని కోర్టుకు వేయడంతో రహదారి నిర్మాణానికి అడ్డంకులు సృష్టించిన విషయాన్ని గుత్తేదారులు రెవెన్యూవారికి తెలుపగా తహాశీల్దార్ పరిశీలించి భూమిని ఆక్రమించుకుని రహదారి నిర్మాణానికి అడ్డంకులు సృష్టించడం నేరమని రహదారి నిర్మాణంకు సహకరించాలని లేనిపక్షంలో రెవెన్యూశాఖ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తహాశీల్దార్ తెలిపారు. తహాశీల్దార్ డి.మంజునాథరెడ్డి, వీఆర్వో తిరపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నరసం, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థల సంయుక్త నిర్వహణల శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా గ్రంథాలయంలో 'ప్రపంచ కవితా దినోత్సవ వేడుకల్ని' ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 'ప్రపంచమొక పద్మ వ్యూహం కవిత్వం తీరని దాహం'అంటూ శ్రీశ్రీ అన్న మాటలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని, అందుకే సమాజంలో ప్రతి ఒక్క కవి బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, అందుకోసం కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని రచనలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, పోతుల పెదవీరనారాయణ, కుర్రా ప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, మిడసల మల్లికార్జునరావు, బీరం అరుణ తదితరులు ప్రసంగించారు. ఇదే రోజు ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని అటవీశాఖ విశ్రాంత అధికారి గుంటూరు సత్యనారాయణ మాట్లాడారు. సభానంతరం ఆహ్వాన కమ్మేళనం పాల్గొన్న కవులను, కవయిత్రులను ఘనంగా సన్మానించారు.

# ఘన వ్యర్థాలపై అవగాహన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : గ్రామాలలో ఘన వ్యర్థాలు ఏ విధంగా తరలిం చాలో వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో శ్రీకృష్ణ శుక్రవారం కే పల్లెపాలెం గ్రామంలోనీ ఎస్ డబ్ల్యూ పిసి ఆవరణలో ఘన వ్యర్థాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం, ఒంగోలు ఎంపీడీవోలు శ్రీకృష్ణ, రాజశేఖర్, ఈవో పిఆర్‌డి ఏ. బాల చెన్నయ్య, వేణుగోపాల్ చక్రవర్తి, ఒంగోలు మండలం నందు గల అన్ని పంచాయతీ లయందు పనిచేయుచున్న క్లాప్ మిత్రాలు, జిల్లా పంచాయతీ అధికారి రిసోర్స్‌పర్సన్ చక్రధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ అవగాహన కల్పించుట జరిగినది.

# కస్టమర్లకు చేరువుగా 'మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్'

- మార్చి నెలలో మరో 12 కొత్త షో రూముల ప్రారంభానికి శ్రీకారం
- 13 దేశాల్లో 391 షో రూములకు విస్తరిస్తున్న 'మలబార్ గ్లోబల్ నెట్వర్క్'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా స్థానం సంపాదించి, ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, భారతదేశంలో తమ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి మార్చి నెలలో 12కొత్త షోరూమ్లను ప్రారంభించబోతుంది. ఈ తాజా విస్తరణతో విశ్వవ్యాప్తంగా మొత్తం మలబార్ షోరూమ్ల సంఖ్య 13 దేశాలలో 391 షోరూమ్లకు పెరుగుతుంది మరియు భారతదేశ వ్యాప్తంగా 19రాష్ట్రాలలో మలబార్ తమ ఉనికిని చాటుకుంటుంది. ముంబైలోని పన్వెల్, పూణేలోని సింహగడ్ రోడ్, ఒడిశాలోని బ్రహ్మపూర్ మరియు సౌభాగ్య నగర్, జార్కండ్లోని ధన్బాద్, కర్ణాటకలోని హొస్పేట్, నాగర్ భావి మరియు చిత్రదుర్గ, ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల, అమలాపురం, మచిలీపట్నం, ఉత్తర్ ప్రదేశ్ లోని వారణాసి ప్రాంతాల్లో ఈ కొత్త షోరూమ్లలు ప్రారంభించబడుతున్నాయి. మలబార్ గ్రూప్ కొత్త విస్తరణలో భాగంగా రూ.600కోట్లు పెట్టుబడిపెట్టగా, ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ హొదాల్లో 406 మంది ఉద్యోగులను నియమించుకుంది. 2025 సంవత్సరంలో కొత్తగా 60 మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్లను ప్రారంభించాలని యోచిస్తోంది, ఈ విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికి మరింత బలోపేతం అవుతుంది. ఈ విస్తరణలో భాగంగా 2025 ఏప్రిల్ నెలలో, మిడిల్ ఈస్ట్, యూకే, కెనడా దేశాలలో మలబార్ గ్రూప్ 5కొత్త షోరూమ్లను ప్రారంభించబోతుంది. ప్రముఖ నటుడు మలబార్ బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది మలబార్ గోల్డ్ & డైమండ్స్ . మలబార్ బ్రాండ్ను బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపారిగా ఈ ప్రచారం హైలైట్ చేస్తుంది. మలబార్ పాటిస్తున్న స్థిరమైన వ్యాపార పద్ధతుల గురించి, ప్రామాణికమైన హాల్మార్క్ చేసిన ఆభరణాలు, ధృవీకరించబడిన సహజ వజ్రాల పట్ల మలబార్ యొక్క నిబద్ధతను నొక్కి వక్కాణిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విస్తరణ గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ ఉనికిని విస్తరించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులకు నాణ్యతతో కూడిన పారదర్శక వ్యాపార పద్ధతులను అందించడం వంటి విస్తృత దృక్పథంతో మావిస్తరణ ప్రణాళిక అనుసంధానించబడింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మా కస్టమర్లకు శ్రేష్ఠత, సమగ్రత, అసమానమైన లగ్జరీని అందించే విశ్వసనీయ బ్రాండ్గా మాస్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

# మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్సులు ప్రారంభం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏండ్లూరు డొంక వద్ద గల జిల్లాస్థాయి మహిళా ప్రాంగణంలో ఈనెల 24వ తేదీ నుండి మహిళలకు ఉచితంగా బ్యూటిషయన్ కోర్సులు శిక్షణ తరగతులు జరగనున్నట్టు జిల్లా మేనేజర్ వై.అంజమ్మ, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల పాటు మహిళలకు ఈ శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్టు ఆమె తెలిపారు. 15 నుండి 45 సంవత్సరాలలోపు గల మహిళలు ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని జిల్లా మేనేజర్ అంజమ్మ కోరారు. శిక్షణ తదుపరి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం మొబైల్ నెంబర్ 8333921346లను సంప్రదించాలని జిల్లా మేనేజర్ అంజమ్మ కోరారు.

# అమ్మనబ్రోలు గ్రామంలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో ఐటిసి వారి సహకారంతో గ్రామసిరి స్వచంద సంస్థ మరియు ముప్పవరపు వీరయ్య చౌదరి యువసేన ఆధ్వర్యంలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. గ్రామసిరి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బసవయ్య మాట్లాడుతూ అడవులను పెంచడం వల్ల రాబోయే తరాల వారికి మంచి ఆహారాన్ని అందించిన వారమవుతాము, పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం కూడా అవుతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి మానవుని జీవన ప్రమాణాలను పెంచాలని సూచించారు. కనపర్తి ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ఈదర వెంకటకృష్ణారావు మాట్లాడుతూ చెట్లను పెంచడం వల్ల భూతాపాన్ని తగ్గించవచ్చని గాలిలో కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని తగ్గించి ఆక్సిజన్ శాతాన్ని పెంచడం వలన భావితరాలకు మంచి చేసిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసిరి మండల కోఆర్డినేటర్ గీత, మండల మైనార్టీ సెక్రటరీ మహమ్మద్ బేగ్, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈదర సుబ్బారావు, ఇస్మాయిల్ బేగ్ అషరఫ్ అలీ, రసూల్, ముజీబ్, ఆయుబ్, కరీం భాష,కరిముల్లా సనావుల్లా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు అప్పారి వెంకటస్వామికి ఘన నివాళులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలు సంయుక్తంగా గిద్దలూరు యూటిఎఫ్ ఆఫీసు నందు నిర్వహించిన సమావేశానికి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి యం. సత్య నారాయణ రెడ్డి హాజరయ్యారు. హాజరైన సభ్యులు అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి యూటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి 25 సంవత్సరాల పాటు పని చేశారన్నారు. ఉపాధ్యాయ లోకానికి విస్తృతమైన సేవలు అందించారని, యూటీఎఫ్ సంఘ బలోపేతానికి అవిరామ కృషి చేశారని, తన 14 సంవత్సరాల సర్వీస్‌ను కూడా వదులుకొని సంఘానికి విస్తృతమైన సేవలు అందించిన గొప్ప ఉద్యమ నాయకుడని అన్నారు. ఉపాధ్యాయులకు డైరీలు, జీవోల ప్రచురణ పుస్తకాలు, 10వ తరగతి విద్యార్థులకు ముఖ్యమైన స్టడీ మెటీరియల్స్ తయారు చేయించే కార్యక్రమాలల్లో క్రియాశీలకంగా పాల్గొన్నరన్నారు.కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, యూటీఎఫ్ నాయకులు జయ చంద్రారెడ్డి, ట్రెజరర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# ఎకెఎన్ చారిటబుల్ ట్రస్ట్ 125వ ప్రపంచ కవితా దినోత్సవం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వీరాయపాలెం ఎం పి యు పి పాఠశాల యందు ఉపాధ్యాయని షేక్ మస్తాన్ భీ అధ్యక్షతన ప్రపంచం కవితాదినోత్సవం జరిగింది. ముందు గా విశ్వ కవి రవీంద్ర నాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వవ్యాప్త ప్రతికూల అంశాలను మార్చ గలిగే శక్తి ఒక్క కవికే ఉందని కనుక విద్యార్థులు కత్తి కంటే కవి, రచయిత కలం నుండి జాలువారిన కవితలు, రచనలు విరివిగా చదవాలని ఉద్బోదించారు. ఎపిటిఫ్ జిల్లా నాయకులు బి.నాగార్జున విక్రమ్ మాట్లాడుతూ ముక్కోటిదేవతల మూలస్తంభ పునాదులపై నిర్మితమైన భరతఖంఢ మూఢ విశ్వాసాలను తన సాహిత్యం ద్వారా వెలుగెత్తిచాటిన విశ్వనరుడు గుర్రం జాషువాయని ఆయన కవితలు చదివి వినిపించారు.సీనియర్ ప్రధానోపాధ్యాయులు పి.దేవదాసు మాట్లాడుతూ కత్తి పట్టిన కథన క్షేత్రం కన్నా కలం పట్టిన కవన క్షేత్రం మిన్నయన్నారు. పాఠశాలకు విశ్వవ్యాప్తకవుల ఫోటోలను,కవితల పోటీలో విజేత విద్యార్థులకు ఎకెఎన్ ట్రస్ట్ ప్రతినిధి అట్లూరి రామారావు బహుమతులను ధృవ పత్రాలను అందజేశారు. గెలుపొందిన విద్యార్థులు వారి కవితలు వినిపించారు.

# డయాలసిస్ కేంద్రానికి లక్ష విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కొరకు లక్ష రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి శుక్రవారం అందజేశారు. లక్ష రూపాయల సహాయంను కనిగిరి పట్టణానికి చెందిన మాధవ రామ్ ప్రసాద్, వేమూరి సత్య, విక్టర్, విశ్వనాథారవు, శ్రీనివాస కుమార్, మామిడి శేఖర్,పైడిమర్రి ఆంజనేయులు, నాయక్, గౌస్ బాషా, పచ్చవ శేఖర్, రమేష్, ఆర్.ప్రసాద్‌లు ఎమ్యెల్యేకు అందజేశారు. కిడ్నీ రోగుల వైద్యం మెరుగుకు డయాలసిస్ కేంద్రం ఆధునీకరణకు విరాళం అందజేసిన దాతలను ఎమ్యెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు .